ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.14.11.2024 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అవుతున్న సందర్భంగా ఈరోజు నుంచి ప్రజా పాలన విజయోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది.
2. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.
3. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులలో జరిగిన అవకతల ఆరోపణలపై విచారణ కు ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమీషన్ గడువు ను రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది.
4. మూసీ పరీవాహక ప్రాంతంలో ఈ నెల16 సాయంత్రం నుంచి 17 ఉదయం వరకు బీజేపీ నాయకులు బస చేయనున్నారు.

----------------------------

**PRAJA PALAN VIJYOTSAVA DINAM**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7వ తేదీతో ఏడాది కాలం పూర్తి అవుతున్న సందర్భంగా ఈరోజు నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన విజయోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఈ

సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో జరిగే ప్రజా పాలన విజయోత్సవాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. 26 రోజులపాటు జరిగే ప్రజా పాలన విజయోత్సవాలు భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజు ప్రారంభమై..... కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు నాడు ముగుస్తాయి. కాగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఈరోజు 14 వేల మంది పాఠశాలలు, గురుకులాల విద్యార్థులతో విద్యా దినోత్సవం నిర్వహించనున్నారు.

**DESK**

--------------------

**REVANTH REDDY NOV 14 GREETINGS**

పిల్లలను జాతి సంపదగా భావించి వారి భవితవ్యం కోసం, నెహ్రూ ఆకాంక్షల మేరకు వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా రేవంత్ రెడ్డి ఆయనకు నివాళులు అర్పించారు. నెహ్రూ పుట్టిన రోజును జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని బాలబాలికలు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నేటి బాలబాలికలే భావి భారత పౌరులని విశ్వసించి ప్రజాప్రభుత్వం పాఠశాల విద్యారంగంలో వినూత్నమైన మార్పులకు శ్రీకారం చుట్టిందని రేవంత్ అన్నారు.

**DESK**

------------------------

**MNCL JOOPALLY ON DHANYAM**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఈరోజు ఆయన నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం మెట్ రాజ్ పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే రైస్ మిల్లకు చేరవేసే విధంగా అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి అన్నారు. రాష్ట్రంలో తగినన్ని గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని మంత్రి వివరించారు.

**PTC MNCL**

-----------------------

**CM REVANTH REDDY DHANYAM**

చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రైతులకు సూచించారు. మహారాష్ట్ర ఎన్నికల పర్యటనలో ఉన్న ఆయన నిన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి....ఇన్‌ఛార్జ్ మంత్రులు, ప్రభుత్వ సలహాదారులతో విడివిడిగా టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడి ..... జిల్లాల వారీగా పరిస్థితుల్ని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**DESK**

--------------------------

**HARISH RAO PATNAM NARENDER REDDY**

వికారాబాద్ జిల్లా కలెక్టర్....అధికారులపై దాడి కేసులో అరెస్టైన బీఆర్ ఎస్ పార్టీ నాయకుడు..... వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని ఈ ఉదయం చర్లపల్లి జైలులో సిద్దిపేటఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు. ప్రభుత్వం రైతుల సంక్షమం కోసం పోరాడే వారిపై కేసులు పెట్టటం తప్పని అన్నారు. కాగా ... ఇప్పటి వరకు ఈ కేసులో పట్నం నరేందర్ రెడ్డి తో సహా 20 మంది అరెస్టై జైలులో ఉన్నారు. పట్నం మహేందర్ రెడ్డికి ఈ నెల 27 వరకు కోర్టు రిమాండ్ విధించింది..

**SDP**

---------------------------

**PC GHOSH COMMISSION EXTENSION**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులులలో జరిగిన అవకతల ఆరోపణలపై విచారణ కు ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమీషన్ గడువు ను రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. నివేదికను ఈ ఏడాది డిసెంబరు నెలాఖరుకల్లా ఇవ్వాలని జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం కోరింది. ఈ మేరకు కమిషన్ విచారణ చేసి నివేదికను సమర్పించే గడువును డిసెంబరు నెలాఖరుదాకా పొడిగిస్తూ నీటిపారుదల శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లను , మాజీ చీఫ్ ఇంజనీర్లు ... ఎస్ఈలను విచారించింది. తదుపరి నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్ అధికారులను విచారణ జరుపుతుంది.

**DESK**

----------------------------

**TUMMALA NAGESWARA RAO ON CHENETA**

రాష్ట్రంలోని ప్రభుత్వశాఖలు, సంస్థలకు అవసరమైన వస్త్రాల సరఫరా కోసం వెంటనే రాష్ట్ర చేనేత సహకార సంఘం టెస్కో కి ఆర్డర్లు ఇవ్వాలని చేనేత, జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఆర్డర్లు వచ్చిన వెంటనే వస్త్రాల ఉత్పత్తి చేపట్టాలని ఆయన టెస్కోకి సూచించారు. నిన్న సచివాలయంలో చేనేత, జౌళి శాఖలపై సమీక్ష నిర్వహించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం వెంటనే చేనేతశాఖ నుంచి వస్త్రాల కొనుగోళ్లకు ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చామని మంత్రి తెలిపారు.

**DESK**

------------------------------

**PVT FM RADIO LICENCES**

ప్రైవేటు FM రేడియోల వేలం కోసం లక్ష జనాభా మించిన 10 పట్టణాలను రాష్ట్రంలో గుర్తించినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్ నగర్, మంచిర్యాల్, నల్గొండ, నిజామాబాద్, రామగుండం, సూర్యపేట్ లో ప్రైవేటు FM కేంద్రం ఏర్పాటుకు ఆసక్తి ఉన్నవారు బిడ్లను వేయవచ్చని చెప్పారు. నిజామాబాద్ లో 4 చానల్లకు, మిగిలిన పట్టణాల్లో మూడేసి చానళ్ళ ఏర్పాటుకు మంత్రిత్వ శాఖ బిడ్లను ఆహ్వానించింది. దేశవ్యాప్తంగా 230 పైగా ప్రైవేటు FM కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది.

**(Soundbyte-Sanjay Jaju on FMs 1.55'' Onwards)**

ఇలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ ప్రాంతీయ కేంద్రాన్ని హైదరాబాద్ లో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు సంజయ్ జాజు తెలియజేశారు.

**MSS/MSL**

-------------------------------

**BJP MOOSI BASA**

మూసీ పరీవాహక ప్రాంతంలో ఈ నెల16న సాయంత్రం నుంచి 17 ఉదయం వరకు బీజేపీ నాయకులు బస చేయనున్నారు. ఈకార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ స్దాయి నాయకులు సుమారు 25 స్థలాల్లో బస చేస్తారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి తెలిపారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో నిద్రించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరించి బీజేపీ మూసీ బస కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన తెలిపారు.

**DESK**

------------------------

**DRDL VISIT**

రక్షణ శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ రాధా మోహన్ సింగ్ నేతృత్వంలోని బృందం నిన్న హైదరాబాద్ లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ లేబరేటరీ DRDL ను సందర్శించింది. ఉత్పాదక అధ్యయన పర్యటనలో భాగంగా బృంద సభ్యులు DRDLనను సందర్శిచింది. భారతదేశం యొక్క రక్షణ సాంకేతికతలలో కొనసాగుతున్న పురోగతిని సమీక్షించడం మరియు క్షిపణి అభివృద్ధిలో భవిష్యత్తు పరిశోధన దిశలను అంచనా వేయడం ఈ పర్యటన

ముఖ్య ఉద్దేశ్యం. ఈ పర్యటనలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన క్షిపణి ప్రదర్శన కేంద్రాన్ని ఛైర్మన్ అధికారికంగా ప్రారంభించారు.

**MSL**

--------------------------------

**GROUP 3 EXAMS CS REVIEW**

ఈ నెల 17, 18 తేదీలలో నిర్వహించే గ్రూప్-3 పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 5.36 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చెప్పారు. ఆమె నిన్న సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. గ్రూప్-1 పరీక్షల మాదిరిగానే గ్రూప్-3 పరీక్షలను కూడా సజావుగా, సక్రమంగా నిర్వహించేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

**MSL**

-------------------------

**ADD GROUP 3 SRD**

గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా, పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సంగారెడ్డి కలెక్టర్ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. జిల్లాలో 15 వేల123 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 49 కేంద్రాలను ఏర్పాటు చేశారని కలెక్టర్ తెలిపారు.

**PTC SRD**

--------------------

**ADD GROUP 3 MNCL**

గ్రూప్-3 పరీక్షల కోసం మంచిర్యాల జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.

**పీటిసి, మంచిర్యాల జిల్లా..**

---------------------

**ADD GROUP 3 NLG**

నల్గోండ జిల్లా వ్యాప్తంగా 28 వేల 353 మంది అభ్యర్థుల కోసం 88 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

**PTC NLG**

--------------------------